నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

శనివారం 14 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 14, 2023 | WANAPARTHY | పేజీలు : 12 PAGES

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఉండాలి

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్
- వనపర్తి, పెద్దమందడి, ఖిల్లాఘణపురం మండలాల్లో పోలింగ్ కేంద్రాల పరిశీలన

8



# లాస్ట్ చాన్స్

- కొత్త ఓటర్ల నమోదుకు మరో అవకాశం
- 31 వరకు గడువు పొడిగింపు
- ఫారం-6కు మాత్రమే వర్తింపు
- పెరగనున్న ఓటర్ల సంఖ్య

8

కొత్తగా ఓటర్ల నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. ఈనెల 9 వ తేదీన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. అక్టోబర్ 4న ఓటరు లిస్టు ప్రకటించినప్పటికీ, షెడ్యూల్ వచ్చిన తర్వాత కూడా చివరి అవకాశంగా ఈనెల 31వతేదీ వరకు ఓటరు నమోదుకు గడువు పెంచింది. కేవలం ఫారం-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదుకు మాత్రమే అవకాశం కల్పించింది. ఇప్పటికే నియోజకవర్గంలో 2,65,622 మంది ఓటర్లు ఉండగా త్వరలో ఓటర్ల సంఖ్య మరింత పెరగనున్నది.

-పెబ్బేరు, అక్టోబర్ 13

సెంటర్ స్ప్రెడ్‌లో..



# టికెట్లపై తలో'చేయి'

## ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో సిగపట్లు

- పార్టీలో భగ్గుమంటున్న వర్గవిభేదాలు
- పెరుగుతున్న ఆశావహులు
- అధిష్టానం తీరుపై నాగం ఫైర్
- నా తడాఖా చూపుతానని సవాల్
- ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని జగదీశ్వర్‌రావు అల్టిమేటం జారీ
- మక్తల్, నారాయణపేట, గద్వాల టికెట్లు స్థానికులకే ఇవ్వాలని పట్టు
- పాలమూరులో బీసీలకు ఇవ్వకుంటే అంతుచూస్తామని హెచ్చరిక
- టికెట్లు అమ్ముకుంటున్నారని అధిష్టానంపై శ్రేణుల ఫైర్
- మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరికలు

కాంగ్రెస్ పార్టీలో ఇంకా అభ్యర్థులు ఖరారు కాకపోవడంతో నేతల వ్యవహారం తలో'చేయి'గా మారింది. ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించినా.. అభ్యర్థుల ఎంపికకు ఇంకా కసరత్తు కొనసాగుతున్నది. దీంతో పార్టీలో రోజురోజుకూ ఆశావహులు పెరుగుతున్నారు. టికెట్ వరిస్తుందో.. లేదో అన్న మీమాంసలో వారికున్న మార్గాల్లో లాబీయింగ్‌కు పాల్పడుతున్నారు. ముందుగానే నాకంటే.. నాకంటూ.. నేతలు ప్రచారం చేస్తుండడంతో టికెట్ల లొల్లి తారాస్థాయికి చేరింది. అయితే ముందు నుంచి పార్టీని నమ్ముకొని ఉన్న నేతలను కాదని ఇతర పార్టీల నుంచి వచ్చిన జంప్ జిలానీలకు సీట్లు కేటాయిస్తారన్న వార్తలతో భగ్గుమంటున్నారు. టికెట్లు గుట్టుగా అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధిష్టానం తీరుపై నాగం జనార్దన్‌రెడ్డి ఆగ్రహం చెందగా.. టికెట్ కేటాయించకుంటే కొల్లాపూర్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని జగదీశ్వర్‌రావు అల్టిమేటం జారీ చేశారు. మక్తల్, నారాయణపేట, గద్వాల టికెట్లు స్థానికులకు, పాలమూరు నుంచి బీసీలకు ఇవ్వాలని శ్రేణులు పట్టుబట్టాయి. ఆశించిన స్థాయిలో టికెట్ల కేటా'యింపుగా' లేకుంటే పార్టీని నమ్ముకున్న వారంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇలా కాంగ్రెస్‌లో టికెట్ల కోసం కుంపటి రగులుతున్నది.

– మహబూబ్‌నగర్, అక్టోబర్ 13
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## తెలంగాణలోనే సంక్షేమ పాలన

8

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్ చేరిన బీజేపీ నాయకులు

సెంటర్ స్ప్రెడ్‌లో..



వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్వీఎమ్మార్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

# పూల పండుగొచ్చింది

- ఆడపడుచులకు అపూర్వ గౌరవం
- నేటి నుంచి ఊరూరా ఉత్సవాలు
- తొమ్మిది రోజుల పాటు నిర్వహణ
- చీర సారెలు పెట్టిన ప్రభుత్వం
- నేడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం
- 22న సద్దుల బతుకమ్మతో ముగింపు
- పీయూలో ముందుగానే మొదలైన వేడుకలు



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఇక ఊరూరా పాటల సందడి మొదలు కానున్నది. సంప్రదాయబద్ధంగా పట్టుచీరలతో అందంగా ముస్తాబైన తెలంగాణ మహిళలు తమకే సొంతమైన బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకోనున్నారు. ప్రతి ఏడాది ఆడపడుచులంతా ఆతృతతో ఎదురుచూసే బతుకమ్మ పండుగ శనివారం నుంచి ప్రారంభం అవుతోంది. సమైక్య పాలనలో ప్రాభవం కోల్పోయిన పండుగకు స్వరాష్ట్రంలో గుర్తింపునిచ్చిన సర్కారు పల్లెలు, పట్టణాల్లోనూ అధికారికంగా నిర్వహిస్తున్నది. తొమ్మిది రకాల పూలతో చేపట్టే బతుకమ్మలతో ప్రకృతి పండుగగా పిలుచుకుంటాం. అయితే ఇప్పటికే విద్యాసంస్థల్లో వేడుకలు షురూ అయ్యాయి. శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థులు బతుకమ్మ ఆడారు.

– నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/కల్వకుర్తి, అక్టోబర్ 13